RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | గురువారం 31 అక్టోబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 171 | పేజీలు: 4 | వెల: రూ.5/-



## దీపావళి శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు ప్రభాత సూర్యుడు దీపావళి శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. కావున శుక్రవారం పత్రిక వెలువడదు. పున:దర్శనం శనివారం.

- మేనేజ్‌మెంట్

### నవంబర్ 1 సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి

# మైలురాయి కానున్నదా?

## మూసినది పునర్జీవన వరదలో రేవంత్ రెక్కలు ఉండేనా... ఊడేనా?



నవంబర్ 1న మన మూసీనది పునర్జీవన శంకుస్థాపనను ఆహ్వానిద్ధాం!
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఇది ఒక అగ్నిపరీక్ష!
మూసీ పునర్జీవన ప్రాజెక్టు వరదలో సీఎం రేవంత్ రెడ్డి గల్లంతు కావద్దని పంచభూతాలను వేడుకుందాం!
దాదాపు ఐదు జిల్లాల ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న మన మూసి అమ్మ
మూసీ పరివాహక ప్రాంతంలో ఇల్లు కట్టుకుని, ఇల్లు కోల్పోతున్న కుటుంబాలను ఆదుకునే అన్ని విషయాలు ప్రజల ముందు ఉంచాలి
వెంటనే మూసీనది పునర్జీవనం పై అన్ని పార్టీలతో కూడిన అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి.
తెలంగాణ మేధావులు, బుద్ధిజీవులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలి.
సమాజానికి దిక్సూచిలు అయిన పత్రికా ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకుంటూ, వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలి.
పర్యావరణ కాములతో బహిరంగ సమావేశం ఏర్పాటు చేయాలి...
ప్రతిదీ పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి
ఇండ్లు కోల్పోతున్న బాధితులకు పక్క ఇల్లు నిర్మిస్తూ, వారి ఉపాధి, ఉద్యోగ, పిల్లల విద్య, వైద్యం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాలి







### ప్రభాత సూర్యుడు దినపత్రిక చీఫ్ ఎడిటర్ కస్తా శంకర్రావు మూసి పునర్జీవంపై శాస్త్రీయ వరద వార్త





**హైదరాబాద్, అక్టోబర్ 30 (ప్రభాత సూర్యుడు):** మూసీనది “సుందరీకరణ” పేరుతో ఒకసారి,” మూసీ ప్రక్షాళన” అంటూ ఇంకోసారి, కాదు! కాదు! ఇప్పుడు “మూసి పునర్జీవనం” అంటూ, కోటి 50 లక్షల కోట్లు అని ఒకసారి, కాదు 70000 లక్షల కోట్లు అని ఇంకొకసారి అది కాదు ఖర్చు పెట్టింది, కోటి నలభై లక్షలే అని నా నా రకాల పుకార్ల మధ్య మూసీనది రచ్చకు తెర లేపింది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా మంత్రి వర్గ బృందం బాధ్యత వహించి, తెలంగాణ ప్రజలకు జవాబు దారిగా ఉ ండక తప్పదు. మూసీ నది సుందరీకరణ కావచ్చు, మూసినది ప్రక్షాళన కావచ్చు, ముసీనది పునర్జీవనం కావచ్చు, ఏది ఏమైనా అర్థం మాత్రం మూసిని బాగు చేయడమే అన్న విషయం తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోలేనంత అమాయకులు కాదు, అన్న విషయం, సీఎం రేవంత్ రెడ్డి గుర్తిస్తే మంచిది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన 5 పేరు మోసిన కంపెనీలను ఆహ్వానించి, పారదర్శకంగా ఆయా కంపెనీ యజమానులకు కాంట్రాక్టర్లు అప్ప చెప్పుతామని, ప్రతిదీ ప్రజల ముందు ఉంచుతానని, అవసరము అనుకుంటే అన్ని పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు తోపాటు, ప్రజా సంఘాలతో, తెలంగాణ మేధావులతో, జర్నలిస్టుల పెద్దలతో, కలిసి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని అన్నారు. అందరి సూచనలను, సలహాలను ప్రభుత్వం స్వీకరిస్తుందని అన్నారు. ముసీ నదిని పునర్జీవనం చేస్తూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు నగరం, భువనగిరి యాదాద్రి, రామన్నపేట, నల్లగొండ, సూర్యాపేట, ఆలేరు, జనగాం జిల్లాలో కొంత భూభాగం, ఆయా జిల్లాల ప్రాంతాలలోని రైతులకు సాగునీరు, త్రాగునీరు అందిస్తామని అన్నారు. హైదరాబాద్ 57 కిలోమీటర్ల పొడవున పారుతున్న ముసీనది ఇరు ప్రక్కల అక్రమ కట్టడాలను తొలగించి సంబంధిత బాధితులకు ప్రత్యామ్నాయంగా పక్కా ఇల్లు కట్టి ఇస్తామని అన్నారు. ఇల్లు కోల్పోతున్న బాధితులకు భరోసా ప్రభుత్వం కల్పిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక పత్రికా సమావేశంలో అన్నారు. ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూసేటట్లు ప్రపంచ ప్రఖ్యాతి గాంచే!!! పర్యాటక నగరం గా హైదరాబాదును తీర్చి దిద్దుతానని తనకు ఇదొక “డ్రీం ప్రాజెక్ట్” అని మొన్న ఈ మధ్యలో దాదాపు 2 గంటల పత్రికా సమావేశము ఏర్పాటు చేసి, మూసీ నదిపై వస్తున్న పుకార్లను సీఎం రేవంత్ రెడ్డి తెరదించారు. ప్రతిష్టాత్మకంగా మూసి పునర్జీవన భారీ ప్రాజెక్టు ను నవంబర్ 1న శంకుస్థాపన చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి కి పాలన పరంగా మైలురాయి కానున్నదా??? మూసీనది పునర్జీవన వరద యుద్ధంలో కొట్టుకపోనుందా ??? వేచి చూడాల్సిందే!!! ఏది ఏమైనా మూసీ నది పునర్జీవన విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దృఢ సంకల్పంతో ఉండడం ఆహ్వానించ దగ్గ విషయమే!!! రేవంత్ రెడ్డి తో పాటు, మంత్రుల బృందాన్ని అభినందించక తప్పదు. దాదాపు 400ల సంవత్సరం ల నుండి హైదరాబాదు నిజాం నవాబ్ల పాలనలో నగర ప్రజలకు మూసీనది తాగునీరు అందించడమే కాకుండా, వ్యవసాయ ఉత్పత్తులతో పాటు, హైదరాబాద్ చుట్టూ పండ్లతోటల ( బాగ్ లను ),లకు కావలసిన స్వచ్ఛమైన నీరును అందిస్తూ నగర ప్రజల దాహార్తి తీరుస్తూ, కూరగాయలకు కావలసినంత నీరును అందిస్తూ, హైదరాబాద్ నగర ప్రజలను మనసారా ఆదుకున్న నది మన మూసీనది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, హుస్సేన్ సాగర్ చెరువుల రిజర్వాయర్ లను నింపుతూ కడుపార నగర ప్రజలకు స్వచ్ఛమైన మంచినీళ్లు అందించిన నది మన మూసినదిని మనం మరువకూడదు. నవంబర్ 1న మన మూసీనది పునర్జీవన ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేయనున్న శంకుస్థాపనను అందరమూ ఆహ్వానిద్దాం, మూసి పునర్జీవన శంకుస్థాపన జయప్రదంగా జరగాలని, పంచభూతాలను మనసారా, వేడుకుందాం!!! దూకుడుతో పోతున్న తెలంగాణ రేవంత్ రెడ్డి సర్కార్ కు మద్దతుగా ఉందాం!!! తెలంగాణ లో పుట్టి, తెలంగాణ గడ్డ నల్లగొండ జిల్లా వాడపల్లి దగ్గర కృష్ణా నదిలో కలిసే మన మూసి అమ్మను ప్రార్థిద్దాం!!! వేడుకుందాం!!! దండం పెడుదాం!!! ఈ మహా యజ్ఞానికి తెరలేపిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారును ఆశీర్వాదిద్దాం!!! హక్కున చేర్చుకుందాం!!!





